ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడండి: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు భూ బకాసురులు కబ్జాకు పాల్పడి కోట్ల రూపాయలు దండుకుంటున్న పట్టినట్టు రెవెన్యూ యంత్రాంగం వ్యవహరించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ హెచ్చరించారు. గురువారం సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కబ్జాకు గురవుతున్న 948 సర్వేనెంబర్ ను పరిశీలించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో యదేచ్ఛగా భూకబ్జా పరంపర కొనసాగుతున్నది భూ బకాసురులు ఎక్కడ ప్రభుత్వ స్థలం కనబడితే ఆక్రమించి బేస్మట్టాలు వేసి వ్యాపారం చేయడం పరిపాటిగా మారిందన్నారు. 948 సర్వే నెంబర్లు దాదాపు 10 ఎకరాల 38 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉంటే అందులో కేవలం నలుగురు వ్యక్తులు మాత్రమే ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా 948 సర్వే నెంబర్ లో గల భూమిని రెవెన్యూ యంత్రాంగం కట్టడాలను తొలగించి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో ఇల్లు లేని నిరుపేదలను కూడగట్టి భూ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకరయ్య. సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు. పట్టణ కార్యదర్శి పి. బాలు. కార్యవర్గ సభ్యులు వెంకటరమణ. జి ఎల్ నరసింహ. పివి రమణ పెంచలయ్య కే బాబు కాకి మల్ల సుబ్బరాయుడు మునిరత్నం బొడ్డు చిన్న పాల్గొన్నారు.

వారణాసిలో ముగిసిన భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: ఉత్తరప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన వారణాసిలో వారంరోజుల పాటు తెలుగువారు నిర్వహించిన భాగవత సప్తాహం గురువారం ముగిసింది. వైయస్సార్, అనంతపురం ఉభయ జిల్లాలకు చెందిన సుమారు వెయ్యి మంది భక్తులు ఈనెల 4వ తేదీన ఇక్కడి నుంచి వారణాసి వెళ్లారు. అక్కడ వారం రోజులు పాటు నిర్వహించిన భాగవత పఠనం కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించినట్లు పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలానికి చెందిన మీడియా ఇన్చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వారణాసి యందు భాగవత శ్రవణ పఠన యజ్ఞం గురువారంతో పరిసమాప్తమైందన్నారు ముఖ్యఅతిథిగా స్వామి గోవింద నామ స్వామి వారి ఆశ్రమ పీఠాధిపతి విచ్చేశారన్నారు. ఆయన ప్రసంగం కాశిలో ఎన్నో జన్మల సుకృత ఫలంగా భక్తులు భావించారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చి భాగవతాన్ని వారణాసి యందు జరపడం పుణ్య కార్యక్రమంగా భక్తులు భావించారన్నారు. కార్యక్రమంలో అన్నవరం రాఘవరెడ్డి, సమాజ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, గురుజాల నారాయణరెడ్డి, గంగిరెడ్డి, నార్పల నారాయణప్ప విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన అంబేడ్కర్ దేశానికే గర్వకారణమని, చురుకైన సంఘ సంస్కర్తగా, ప్రముఖ న్యాయవాదిగా చిరస్మరణీయుడని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.అంజనేయ ప్రసాద్ అన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో గురువారం ముందస్తుగా డా. బీ.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి ఆంబేద్కర్ అని అన్నారు. నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత రత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన శేష జీవితాన్ని దళిత సమాజం పునరుద్ధరణకు అంకితం చేశారని కొనియాడారు. సంఘ సంస్కర్త, రాజకీయవేత్తగా ఆయన దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్మశానానికి దారి చూపండి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రం లోని సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాల యం-1 పరిధిలో నివసిస్తున్న ప్రజలు ఎవరైన కాలాతీతం అయిన వారిని స్మశాన వాటికకు తీసుకువెల్లేందుకు దారి లేక పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి గురువారం తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లో ఎవరైన కాలాతీతం ఆయిన సంధర్భాల్లో వారికి స్మశానానికి తీసుకెల్లేందుకు గతంలో ఉన్న రహదారి అక్రమణకు గురికావడంతో స్మశాన వాటికలోకి వెల్లేందుకు దారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని అధికారులు తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఉన్న రహదారికి కంచె వేయడంతో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొం దని చివరకు స్మశానానికి వెల్లే రహదారిని కూడ ఆక్రమించారంటే మండల కేంద్రంలో ఎంతటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని అన్నారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్ సెంటర్ నిర్మాణానిని స్థల సేకరణ త్వరగా పూర్తిచేయాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య, వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇఫ్తార్‌విందు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ఒంటిమిట్ట మండలంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు శుక్రవారం స్థానిక సాయిభారతి స్కూలు నందు ఇఫ్తార్‌విందు ఇస్తున్నట్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు పాల్గొంటారు. కావున ఒంటిమిట్ట మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని మా ఆతిధ్యాన్ని స్వీకరించాలని వారు కోరారు.

మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు గడువును పెంచాలి: సీపీఐ

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించిన దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు ఉందని.. దానిని ఈనెల ఆఖరు వరకు పొడిగించాలని సిపిఐ కమలాపురం నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య అన్నారు.. వీరపునాయుని పల్లెలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు చదువు మరియు ఇతర అవసరాల నిమిత్తం ప్రతి నెల 4000 రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.. రెవెన్యూ అధికారులు సకాలంలో ఈ పత్రాలు మంజూరు చేయాలని కోరారు.. ఈ పత్రాలు పొందాడానికి సమయం ఎక్కువ అవుతుందని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మిషన్ వాత్సల్య దరఖాస్తు గడువు పెంచాలని ప్రభుత్వానికి కోరారు.. ఎక్కువమంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే దరఖాస్తు గడువు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు... ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బి. పవన్ కుమార్ పాల్గొన్నారు.

భూసార పరీక్షపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చెన్నూరు : రైతుభరోసా కేంద్రం చెన్నూర్ 2 లో భూసార పరీక్ష నేల ఆరోగ్య పరిస్థితి పై మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ టి స్వామి చైతన్య గారు మట్టి నమూనా తీయు విధానం గురించి తెలియజేశారు. ఎకరానికి 8 చోట్ల మట్టి నమూనా సేకరించాలి వరి మొదలగు పంటలకు 15 సెంటీమీటర్లు లోతు వరకు పత్తి వంటి వాణిజ్య పంటలకు 30 సెంటీమీటర్లు లోతు వరకు అలాగే పండ్ల తోటలకు ఒకటి లేదా రెండు మీటర్ల లోతు వరకు మట్టి నమూనా సేకరించి పరీక్షకు పంపించవలెను. అలాగే నీటి పరీక్షకు బోరు నుంచి నీటిని సేకరించి అదే రోజు పరీక్షకు లాబరేటరీకి పంపించవలెనని తెలిపారు. అలాగే రైతు శిక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డి. వి.రమణా రెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు వలన భూమికి కలిగే ఉపయోగాలను తెలియజేశారు పి పద్మజ ఏవో ఎఫ్ టి సి రైతుశిక్షణ కేంద్రం మాట్లాడుతూ చౌడు నెలలను గుర్తించు విధానము జిప్సంతో చౌడును తగ్గించే విధానం గూర్చి తెలియజేశారు.రైతు భరోసా కేంద్రం వారీగా టార్గెట్ ప్రకారం మట్టి నమూనాను సేకరించమని తెలుపడం జరిగినదిఈ కార్యక్రమంలో ఎఫ్ టి సి రైతుశిక్షణ కేంద్రం ఏవో పద్మజ, వ్యవసాయ అధికారి శ్రీదేవి, రైతుభరోసా కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్ర మంలో 49వ రోజు టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని కొప్పరపు సుబ్బారావు వీధి, రంగయ్య గారి వీధిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రవీణ్‌కుమార్ రెడ్డి వివరించారు. ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరల ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని అన్నారు. ఆంధ్రప్రదేష్ అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ, ప్రశాంత్‌చంద్ర, సుబ్రమణ్యం, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 14వ వార్డు మస్తాన్ గోలే, శ్రీనివాసులుతో పాటు నందమూరి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

104 వాహనం సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : ఏదైనా జనాలు ఎక్కువ ఉన్నటు వంటి ప్రదేశాల్లో ఈ 104 వాహనం వెళితే ప్రజలకు ఉపయోగపడు తుందని నగరంలోని పలువురు ప్రజలు వాపోతున్నారు. గతవారంకు ముందే 104 సేవలు అక్కడే అందిస్తున్నారని నగర ప్రజలు వాపోతున్నారు. జనాలు ఉన్నచోట 104 రావడం తక్కువ అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలు ప్రజల వద్దకే అందించాలనే సంకల్పంతో 104 వైద్య సేవలు అందించే వాహనాన్ని ఏర్పాటు జరిగిందన్నారు. ప్రజలు ఎక్కువ గుమికూడే లేదా త్వరగా తెలిసేలా వారు చేరుకునే ప్రదేశాల్లో ఈ 104 సేవలు అందించాలి కానీ నగర పంచాయతీ లోని 104 సిబ్బంది ఇక్కడ ఊరు చివర చిట్టచివర ఉన్నటువంటి జనావాసాలు తక్కువ నటువంటి ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద 104 వాహనాన్ని నిలుపుకొని అక్కడే కొంతమందిని రోగులుగా చూపించే ప్రయత్నాలు చేశారు. కానీ అక్కడికి చాలామంది ఎవరు ప్రజలు లేకపోవడంతో అరకోరగా వచ్చి వెళ్తున్నారు. ఏదైనా జనాలు ఎక్కువ ఉన్నటువంటి ప్రదేశాల్లో ఈ 104 వాహనం వెళితే ప్రజలకు ఉపయోగపడుతుం దని పలువురు ప్రజలు కోరుతున్నారు. నగరంలోని హాస్పిటల్ వద్దకు వెళ్లలేని వృద్ధులకు 104 సేవలు మరింత అందించాలని వారు కోరారు.

వీరన్నగట్టుపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపులపాయ సచివాలయ పరిధిలోని వీరన్నగట్టు పల్లె గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం ఏర్పాటు చేశారు. రెండోరోజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కలియతిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అంటూ వాకబు చేశారు. ఇందుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామానికి విచ్చేసిన అవినాష్‌రెడ్డికి పూలవర్షం కురిపించారు. మహిళలు తిలకందిద్ది హారతులు పట్టారు. అనంతరం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నవరత్నాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. దశదిశగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరడంతో ప్రజలందరూ సుఖసంతోషాల తో ఉన్నారన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనే మా భవిష్యత్- జగనే మా నమ్మకం స్టిక్కర్ కార్యక్రమానికి ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష చూస్తే రాబోవు కాలంలో మళ్లీ వైసీపీ ప్రభుతం అధికారం చేపడతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

మట్టి నమూనా సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : రైతుల నుంచి పంట పొలాలలో మట్టి నమూనా సేకరణలు చేపట్టాలని సేకరణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి సూచించారు. గురువారం మండల పరిధిలోని పుత్త చిన్నాయపల్లి ఆర్ బి కే లో మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది రైతుల పంట పొలాల్లో మట్టి నమూనాలను సేకరించి వాటిని పరీక్షలకు పంపాలన్నారు. మట్టి మృత్తిక ఆరోగ్య పరీక్షలను చేయించిన తర్వాత వాటి వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. పరీక్షల అనంతరం అందుబాటులో ఉన్న పోషకాలకు అనుగుణంగా ఎరువుల వాడకంపై రైతులకు వివరించాలన్నారు. ప్రతి ఆర్ బి కే పరిధిలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బందికి కొన్ని మట్టి నమూనాలను సేకరించే విధానం పై అవగాహన కల్పించారు.

18 నుంచి పుష్పగిరి బ్రహ్మోత్సవాలు
గోడపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన క్షేత్రాల్లో ఒకటిగా పిలవబడే పుష్పగిరి క్షేత్రంలో ఈ నెల 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సుమంత్‌స్వామి తెలిపారు. అందుకు సంబంధించిన గోడపత్రికల ను వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లిలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 23వ తేదీ ఆదివారం భారతీ సిమెంట్ వారి సౌజన్యంతో ఫ్లడ్ లైట్ల వెలుతురులో సాయంత్రం ఐదు గంటలకు అఖిలభారత ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన ఓల్డ్ క్యాటగిరి వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బండలాగుడు పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిలను ఆహ్వానించామన్నారు. కార్యక్రమంలో కమలాపురం వైస్ ఎంపీపీ చెన్నకేశవ రెడ్డి, పుష్పగిరి చైర్మన్ సుబ్బారెడ్డి, ఖాజీపేట వైస్సార్సీపీ మండల కన్వీనర్ మురళి మోహన్ రెడ్డి, అధినిమ్మాయపల్లి వైస్సార్సీపీ లీడర్ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, పుష్పగిరి ఆలయ అర్చకులు సుమంత్ స్వామి పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లెలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ నాయకత్వంలో బ్రహ్మంగారి మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని పోలేరమ్మ నగర్, కక్కయ్య నగర్, చౌదరవారిపల్లె, కొండూవారిపల్లె తదితర గ్రామాలలో టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం హయాంలో పుట్టా సుధాకర్‌యాదవ్ కృషితో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని ప్రజలకు తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వారితో ప్రభుత్వ పనితీరుపై పార్టీ ఫోన్ నెంబర్ 92612 92612కు సమస్యలను తీసుకువెల్లారు. ఈ కార్యక్రమంలో నాగిపోగు గంగయ్య, శిరయ్య, బ్రహ్మయ్యతో సహా తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని 9వ వార్డు కౌన్సి లరు సుంకర పుష్పవతి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 9వ వార్డు పరిధిలో గురువారం జగనే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న అన్న అంశానికి సంబంధించి ఇంటింటికీ స్టిక్కర్ అతికించే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన అన్ని రకాల సంక్షేమ పథకాలు పూర్తిగా విజయవంతమయ్యాయన్నారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం అదే విధంగా ఇంటింటికీ స్టిక్కర్లు అతికించే కార్యక్రమానికి కూడా ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. అన్ని వర్గాల మోములో చిరునవ్వు కన్పిస్తుండటం జగన్ సుపరిపాలనకు ఓ నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈవెంట్స్ ఎంతో ఉపయోగపడుతున్నాయి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల వారు ఏర్పాటుచేసిన శివానంద స్మరణం రాష్ట్ర స్థాయి ఈవెంట్స్ ఎంతో ఉపయోగ పడుతున్నాయని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తెలిపారు గురువారం కేఎస్ఆర్ఎం ఇంజనీ రింగ్ కళాశాలలో జరుగుతున్న కే ఎస్ ఆర్ ఎమ్ 2కె 23 ఈవెంట్స్ కు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ రాయచోటి శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మానస మాట్లాడుతూ కాలేజీ లో ఎన్విరాన్మెం ట్ చాలా బాగుందని తెలిపారు ఇక్కడికి వచ్చిన విద్యార్థులు కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఈవెంట్స్ లో టీపీటీ ప్రజెంటేషన్ కొరకు వచ్చానని తెలిపారు ఇటువంటి ఈవెంట్స్ వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటపడు తుందన్నారు అనంతరం తిరుపతి రంగంపేట నవనీత్ కుమార్ మాట్లాడుతూ పేపర్ ప్రజెంటేషన్ చేయడానికి కేస్ఆర్ఎం కళాశాల కు వచ్చామని తెలిపారు ఈ కాలేజీలో మంచి వసతులు కల్పించారు పాల్గొనేందుకు ప్రతి ఒక్కరికి ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొనేందుకు ప్రోత్సాహం ఇచ్చారు ఇటువంటి ప్రోత్సాహాన్ని ఇచ్చినటువంటి కళాశాల యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ పులివెందుల జేఎన్టీయూ సివిల్ ఇంజనీర్ చదువుతున్న నన్ను ఈ కళాశాలలో పిలవడం చాలా సంతోషకరం ఉందన్నారు అందులో శివానందరెడ్డి 74వ జయంతి సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నందుకు యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కెఎస్ఆర్ఎమ్‌లో రాష్ట్రస్థాయి ఫెస్ట్ ఆరంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో శివానంద స్మరణం రాష్ట్ర స్థాయి ఫెస్ట్ కనెక్ట్-2కె23 కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి కళాశాల పూర్వ విద్యార్థిని (2009-13) బ్యాచ్ ఈసీఈ బ్రాంచ్ విద్యార్థిని ఎం. శ్రీలత డి.ఎస్.పి రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థి ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యలో ఇటు తల్లిదండ్రులకు, కళాశాలకు భావితరాల వారికీ స్ఫూర్తి కలిగే విధంగా, అటు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నోవేటివ్, కొత్త ఆవిష్కరణలకై కళాశాల వనరులు అధ్యాపక సిబ్బంది వారి మార్గదర్శకాలను సలహాలను పాటించి ఉన్నత రంగాలలో స్థిరపడాలని క్రమశిక్షణ కృషి పట్టుదలతో ఉంటే ఏదైన సాధించవచ్చునని, మేము చదువుకున్నప్పటి నాటి నుండి నేటికీ కళాశాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పటిష్ట ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ప్రతిభను, ఆధునిక సాంకేతికను వెలికితీయడానికి దోహదపడతాయని, ప్రముఖ సంస్థలతో ఆదిత్య బిర్లా గ్రూప్, ట్రయోవిజన్, ఇండియన్ సర్వీసెస్, ఐబీఎం, వంటి సంస్థల ముఖ్య కార్యనిర్వాహక సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ వెంకట రమణ, సమన్వయకర్త లీనా రాస్తాపూర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వివిధ కళాశాల నుండి విచ్చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సిద్ధం

వైసీపీ అసమర్థ పాలనకు చరమగీతం- కారిడార్ పేరిట పచ్చి అబద్దాలు
గతంలోనే ఎర్రగుంట్ల అభివృద్ధి- లోకేష్ పాదయాత్రకు అపూర్వస్పందన- టీడీపీ ఇన్‌ఛార్జి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలోనే పాలన ఉండవచ్చునేమోనన్న ఆశలతో రాష్ట్ర ప్రజలు 2019 ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టారని కానీ ప్రజల ఆశలపై నీళ్లు చల్లి అసమర్థ పాలన కొనసాగిస్తున్న ఖ్యాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కొనసాగిస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని గుర్తుచేశారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక సమస్యలతో కొట్టుమిట్టాడడం జరుగుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు మొదలుకొని పన్నుల చెల్లింపు వరకు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకోవడం జరుగుతోం దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రధాన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని దుయ్యపట్టారు. ప్రత్యేక హోదా అటకెక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. పారిశ్రామిక ప్రగతి కాగితాలకే పరిమితమైందన్నారు. ప్రత్యేకహోదా నినాదంతో గత ఎన్నికల్లో నిరుద్యోగ యువత ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి ఇప్పుడేం సమాధానం చెబుతారని గట్టిగా ప్రశ్నించారు. ఈ నాలుగేళ్లలో వ్యవసాయ రంగం కుదేలైందని కర్షకులకు ప్రోత్సాహక పథకాలు కరువయ్యాయని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 90శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు మొదలు ఇతరత్రా ప్రయోజనాలు దక్కేవని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. రూ.3వేల కోట్లతో ఏర్పాటు చేస్తామన్న ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. తాము బాదుడే బాదుడు, రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాల పేరిట ప్రజల మధ్యకు వెళుతున్న సందర్భాల్లో ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతున్న తీరు నేటి అసమర్థ పాలనకు అద్దం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే జరుగనున్న ఎన్నికల్లో వైసీపీ పాలనకు చరమగీతం పాడుతూ టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని భూపేష్ గుర్తుచేశారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఎప్పుడో ఎవరూ చెప్పలేని స్థితి నెలకొనడం ఏ మేరకు సబబో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు లేక జిల్లాలోని నిరుద్యోగ యువత అల్లాడుతున్న నేపథ్యంలో పారిశ్రామిక కారిడార్ పేరిట పచ్చి అబద్దాలను ప్రచారం చేసుకుంటున్న ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. చెత్త మీద పన్నులు విధించిన చెత్త ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఖ్యాతి గడించారని ఆయన దుయ్యపట్టారు.

గతంలోనే ఎర్రగుంట్ల అభివృద్ధి: గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని ప్రస్తుతం అభివృద్ధి జాడే లేదని భూపేష్ ధ్వజమెత్తారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వీధి దీపాలు వచ్చాయే తప్ప ప్రస్తుత పాలకులు సాధించిందేమీ లేదని ఆయన దుయ్యపట్టారు. పాత నిర్మాణాలకు రంగులు వేసి వాటిని తమ ఖాతాల్లో జమ చేసుకునే ప్రయత్నాల్లో వైసీపీ నేతలు ఉన్నారని భూపేష్ ఎద్దేవా చేశారు. ఎర్రగుంట్ల పరిసర ప్రాంతాల్లోని ప్రకృతి ఖనిజ సంపదలను కొల్లగొడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు. ధనార్జనే ధ్యేయంగా నేటి పాలకులు దోపిడీ పర్వానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు. ప్రజలు వీటన్నింటిని గమనించి జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

భూపేష్ పరామర్శ: మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చెమికల రామ మోహన్‌రెడ్డి తల్లిని గురువారం భూపేష్ పరామర్శించారు. అలాగే ఎర్రగుం ట్ల పురపాలిక మాజీ కౌన్సిలర్ కోగటం నారాయణరెడ్డి కుమారుడు వీరారెడ్డిని కూడా ఆయన పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వీరారెడ్డి చికిత్స అనంతరం ఇంటి వద్ద ఉన్న నేపథ్యంలో భూపేష్ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఎలకల బయ్యపురెడ్డి, సంజీవ్‌రెడ్డి, చాంద్‌బాష, బాలు, సర్వరాజుపేట శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సురెన్స్ అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ జి.వెంకటశివ సతీమణి లక్ష్మి ప్రసన్నకు రూ. 21 లక్షల 40 వేల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని గురువారం జిల్లా ఎస్పీ అన్బురాజన్ జిల్లా పోలీసు కార్యాలయంలో చెక్కు రూపంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ వెంకటశివ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ ఎస్.జ్యోతి, 'పి' సెక్షన్ సూపరింటెండెంట్ ఈ.సురేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ వీరారెడ్డి మాట్లాడుతూ మొత్తం నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 1046 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా వీరిలో ముగ్గురు గైర్హాజరయ్యారన్నారు. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కూడా కల్పించమన్నారు. ఎక్కడా కాపీయింగ్ అను మాటకు తావే లేకుండా చర్యలు చేపట్టామన్నారు. శనివారంతో ఈ పదో తరగతి పరీక్షలు ముగుస్తాయని వీరారెడ్డి వెల్లడించారు.

పారిశుధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలో జరుగుతున్న పలు పారిశుధ్య పనులను గురువారం మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి పరిశీలించారు. ఇంటింటికి చెత్త సేకరణ, అలాగే వాహన వాడుక నిర్వహణ తదితర అంశాల గురించి ఆటో డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణదశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టామన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడే ప్రసక్తే ఉండదని ఆయన తెల్చిచెప్పారు. అన్ని రకాల అభివృద్ధి పనులను వీలైనంత వరకు నిర్దేశిత గడువులోపు పూర్తయ్యేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

నేడు హాస్టల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలని నగరి గుట్ట ప్రాంతంలో ఎస్సీ 1,2 సాంఘిక సంక్షేమ సవతి గృహం ఆవిరణలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించ నున్నట్లు స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఈ వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని రాజు కోరారు. విజేతలకు బహుమతులను ప్రదాన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-వేముల: భూసార పరీక్షలతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారి చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం ఆయన వ్యవసాయ అసిస్టెంట్లకు భూసార పరీక్షలకుపై శిక్షణ కార్యక్ర మము నిర్వర్తించారు. ఆయన మాట్లాడుతూ మండలములోని ప్రతి రైతు భూసార పరీక్షలుచేయించుకొని పంటలు సాగుచేయడము ద్వారా భూమిలోని పోషకాలను తెలుసుకొని దానికి అను గుణంగా ఎలాంటి ఎరువులు వాడాలో తెలుస్తుందని తెంపా రు.. తద్వార ఎరువులపై అనవసర ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు. భూసార పరీక్షల సమయంలో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఆయన కోరారు.

విద్యార్థినీలకు పీరియడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మదర్ థెరెసా ఫౌండేషన్, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వారి సహకారంతో బ్రియాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల (బి.కోడూరు) నందు హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను ఫౌండేషన్ నిర్వాహకురాలు చిత్తా ప్రజ్వలా రెడ్డి, డాక్టర్ మౌనిక రెడ్డి నిర్వహించి పీరియడ్స్‌పై అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల పీరియడ్స్ అనేవి నాచురల్‌గా జరిగే ప్రక్రియని దీనిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని చాలా మందిలో అపోహలు ఉన్నాయని వాటిని విడనాడాలని సూచించారు. ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుతూ శానిటరీ నాప్కిన్స్ ఉపయోగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. అంతేగాక ఆరోగ్య జాగ్రత్తలను సూచనలను తెలియజేసి, వందమంది ఆడపిల్లలకు చిత్తా థామస్ రెడ్డి, డాక్టర్ గీత ఏరువ సహకారంతో మెన్స్ట్రుపీడియా కామిక్ అనే పుస్తకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయుని బృందం, ఏఎన్ఎం పాల్గొన్నారు.

జగన్‌కు అబద్ధాలు చెప్పడం అలవాటే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్‌కు అపద్దాలు చెప్పడం అలవాటేనని కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్, అబద్ధాలు కవల పిల్లలు రెండు సమానమేనన్నారు. ఆది నుంచి అబద్ధాలు చెప్పడం జగన్‌కు పరిపాటిగా మారిందన్నారు. తనకు ఆర్థిక బలం లేదని ఇటీవల ముఖ్యమంత్రి బహిరంగ సభలో చెప్పిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రులలో అత్యంత సంపన్నుడు జగన్మోహన్ రెడ్డి, అత్యంత పేదరాలు మమత బెనర్జీ అని ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. 2019 ఎన్నికల అఫిడవిట్ వివరాల ఆధారంగా జగన్ ఆస్తి విలువ రూ.510 కోట్లు, మిగతా 29 మంది ముఖ్యమంత్రుల ఆస్తి విలువ కూడిన జగన్ కంటే తక్కువేనన్నారు. తనకు మీడియా బలం లేదని, జగన్ బహిరంగ సభలో చెప్పారన్నారు. మరి సాక్షి దిపత్రిక, సాక్షి టివి జగన్‌వి అని లోకానికంతటికీ తెలుసన్నారు. బొంకర బొంకర పొలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటి కాయంత అన్న చందంగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మానుకోవాలన్ని జగన్ కు సూచిస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైసీపీ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ సర్కిల్ నందు మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఉదయం 08:30 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇంఛార్జి మదన్ మోహన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

సమిష్టి కృషితో లక్ష్యసాధన

నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామూనాయక్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ ఉద్యోగుల నుండి మండల స్థాయి బాధ్యులు, నియోజకవర్గ స్థాయి పర్యవేక్షకులు సమిష్టిగా కృషి చేయడం ద్వారానే గృహ నిర్మాణ లక్ష్యాలు చేరుకోవడం సులభతరం అవుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ (గృహ నిర్మాణ) రామూనాయక్ ఉద్ఘాటించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనం లో ఎర్రగుంట్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామూనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయదలిచిందని గుర్తుచేశారు. ఈ విషయంలో అశ్రద్ధ, అలసత్వం ప్రదర్శిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుం దని ఆయన హెచ్చరించారు. అంతకు ముందు స్పెషల్ ఆఫీసర్ రామూనాయక్ మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, మండల ప్రత్యేక అధికారి బ్రహ్మయ్యతో భేటీ అయి గృహ నిర్మాణాలపై చర్చించారు. పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై వీరు చర్చించుకున్నారు.

ఈద్గాలో వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రంజాన్ పండుగ పర్వదినం సంధర్భంగా నమాజు సమయంలో ఈద్గాలో షామియాన, మంచినీరు, కూలర్ల వసతి కల్పించాలని అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మెన్ బంగారురెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. రంజాన్ పండుగ నాడు నమాజు సమయంలో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా మసీదుల వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లి తప్పకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈద్గా పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి ప్రెసిడెంట్ బొల్లవరం బాషా, జాయింట్ సెక్రటరీ బాబా, 23వ వార్డు ఇంచార్జ్ హిదాయత్, 25వ వార్డు ఇంచార్జ్ నూరి, 23వ వార్డు కౌన్సిలర్ ఖలీల్ బాషాలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బిర్యానీ ప్యాకెట్లు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ప్యారడైజ్ హెూటల్ యజమాని రిజ్వాన్ ఆయన కుమారుడు మహ్మద్‌అయాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి , కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ప్యారడైజ్ హెూటల్ అధినేత రిజ్వాన్, ఇస్లాం పురం మైనారిటీ యూత్ జహీర్, అసిఫ్, అల్తాఫ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షపై శిక్షణ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పెద్దకుడాల ఆర్‌బికెలో గురువారం భూసార పరీక్షలపై వీహెచ్‌ఏలకు శిక్షణా కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మొక్కలకు అవసరమైన పోషకాలను అందిస్తూ మొక్కల పెరుగుదలకు, దిగుబడి అందించడంలో ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. అయితే నేల పోషక సామర్థ్యాన్ని తెలుసుకుని అందుకు అవసరమైన ఎరువులను అందిస్తే పూర్తిస్థాయిలో దిగుబడి సాధించడం సాధ్యమవుతుందన్నారు. నేలలో ఉన్న పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడానికే భూసార పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు ఏ విధంగా నిర్వహించాలన్న అంశంపై ఆయన వీహెచ్‌ఏలకు సమగ్రంగా విరించారు. భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించి, వారు ముందుకు వచ్చేలా కృషి చేయాలన్నారు.

టీచర్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుకు 1998 డిఎస్సిలో బుధవారం కడపలో జరిగిన కౌన్సిలింగ్ నందు ఉపాధ్యాయ ఉద్యోగం వరించింది. సిద్ధవటం దిగవపేటలో అతనిని టీచరుగా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నీలి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కడప జిల్లా అధ్యక్షుడిగా సేవలందించానని, 25 సంవత్సరాల నాటి టీచర్ పోస్టు ఒక కలగా ఉండేదని, ఆ కల నెరవేరుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, ఇంకా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా సమర్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు. మీడియాకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం సహకరిస్తే రిటైర్మెం ట్ తర్వాత తిరిగి తన రెండవ ఇన్నింగ్స్ రాజకీయంగా ప్రారంభిస్తామన్నారు.

ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పివెంకటాపురం గ్రామంలో గురువారం జరిగిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి సారధ్యంలో అట్టహాసంగా జరిగింది. నేతలు గ్రామానికి చేరుకోగానే బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువలు, గజమాలలతో నాయకులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే పేరుపేరున పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుతెన్నులను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి నుండి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలను వాటిని పరిష్కరించేందుకు వీలుగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి కర్న నమోదు చేసుకోవడం కనిపించింది. కొన్ని సమస్యలను అక్కడే ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెనువెంటనే పరిష్కరించారు. ఆద్యంతం కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగింది. ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపులతో గ్రామస్తులు తడిసిముద్దయ్యారు. మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దారు.ఈ సందర్భంగా శ్రేణులకు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. పలువురు శీతల పానీయాలు, తేనేటి విందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, పార్టీ మండల బాధ్యులు సురేంద్రారెడ్డి, గ్రామసర్పంచ్ రవీంద్రారెడ్డితో పాటు బత్తల రాజశేఖర్‌యాదవ్, కందుకూరి సాంబశివారెడ్డి, కందుకూరి నారాయణరెడ్డి, బాబయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బద్వేల్ : ఏప్రిల్ 15 తేదీన బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గుండె సంబంధించిన వైద్యునిపుణులు నంద్యాల శాంతిరాం ఆస్పత్రి నుండి వైద్యులు వచ్చుచున్నారు. కనుక బద్వేల్ తాలూకాలోని విశ్రాంతి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుండె సంబంధించిన చికిత్సకు వచ్చేవారు వారి వెంట హెల్త్ కార్డు ఆధార్ కార్డు తప్పక తీసుకురావాలని కోరారు. గుండెకు సంబంధించిన ఈసీజీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని గుండె సంబంధించిన జబ్బులు ఉన్నవారికి నంద్యాలలో ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని కనుక విశ్రాంతి ఉద్యోగులందరూ 15వ తేదీ ఉదయం 9 గంటలకే బద్వేల్ పెన్షన్ కార్యాలయంకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి గంగన్న పాల్గొన్నారు.

రూ.30లక్ష డ్వాక్రా సొమ్ము స్వాహా

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలంలో ఓ యానిమేటరు చక్రం తప్పింది, ఏకంగా సుమారు రూ.30లక్షల వరకు డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అమాయకులు, చదువురానివారే టార్గెట్‌గా ఆ యానిమేటరు డ్వాక్రా మహిళలను బురిడి కొట్టించినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. కొంత మంది అధికారులు, ఆర్పీలు, బ్యాంక్ సిబ్బందితో చేతులు కలిపి ఆ యానిమేటరు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. తొండూరు మండలం గంగనపల్లి గ్రామంలో కొంత మంది మహిళలు డ్వాక్రా సంఘాలుగా ఏర్పడ్డారు. ఆ యానిమేటరు అందరితో చనువుగా ఉంటూ నమ్మబలికింది. ఆమె చెప్పినట్లు వినే పరిస్థితి అలవాటు చేసింది. ఇంకేముంది అమాయకులైన ఆ మహిళలను యానిమేటరు మాటలు బాగా నమ్మారు. అదిగో ఇదిగో అంటూ ఎన్నో మాయ మాటలు చెప్పడంలో ఆ యానిమేటరు అందెవేసిన చేయిగా పలువురు మహిళలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా ఏడాది కాలం గడచిన తర్వాతకానీ తాము యానిమేటరును నమ్మి మోసపోయామని తెలియరాలేదు. డబ్బు విషయం బ్యాంక్‌లో విచారించగా మీరు డ్రాచేశారు. ఇవిగో మీ సంతకాలు అని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యారు. చివరకు చేసిందేమీలేక తాము యానిమేటరు చేతిలో మోసపోయామని తెలియడంతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులు నిర్ధారించాల్సి ఉంది.

ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని తపాలా శాఖ సమీపంలో ఉన్న వెన్నెల హై స్కూల్ (ఆంగ్లం బోధన) నందున ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు ఆ పాఠశాల కరస్పాండెంట్ అప్పాజీ ప్రవీణ్ హెడ్ మిస్ ఏ మాధవి ఆధ్వర్యంలో వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ అప్పాజీ ప్రవీణ్ మాట్లాడుతూ మన భారత దేశ రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అందించిన సేవలు చిరసినియమని కొని ఆడారు. అంతకుముందే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆ పాఠశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ స్థలపరిశీలన

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వ విద్యాలయం నూతన భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వం కేటాయించిన భూమిని విశ్వవిద్యాలయ వీసీ, రిజిస్ట్రార్లు పరిశీలించారు. గురువారం ఉద యం పెండ్లిమర్రి మండలం గంగనపల్లి గ్రామపరిధిలో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ ఏర్పాటుకు కేటాయించిన 110.36 ఎకరాల భూమిని వైస్ చాన్సలర్ ఆచార్య బి. అంజనే యప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి పరిశీలించా రు. రెవిన్యూ అధికారులు ప్రభుత్వం కేటాయించిన భూమిని విశ్వవిద్యాలయానికి అప్పజెప్పాల్సి ఉన్న నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యల గురించి చర్చించారు. అనంతరం స్థానిక వీఆర్‌ఓ పృథ్వీరాజ్, సర్వేయర్ సుబ్బరాయుడులు విశ్వవిద్యాల యానికి కేటాయించిన స్థలాన్ని, హద్దులను అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా వీసీ, రిజిస్ట్రార్లు మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు భూమిని అప్పజెప్పిన వెంటనే కంపచెట్లను తొలగించి, చదునుచేసే పనులను ప్రారంభించాలని సూచించారు. అన్ని పనులు సవ్యంగా జరిగితే జూలై 8వ తేదీ నాటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించేందుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సూపరింటెండెంట్ వై. పవన్ కుమారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

మలేషియా ఆశా యూనివర్సిటీతో వైవియు ఎంఓయు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం మలేషియా లోని ఆశా యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం (మెమొండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్) (ఎంవో యూ) కుదుర్చుకుంది. వైవియు ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ సమక్షంలో విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మలేషియా దేశం ఆశ విశ్వవిద్యాలయం ప్రతినిధి ఆచార్య సి వెంకట సురేష్‌బాబులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సందర్భంగా ఉపకులపతి ఆచార్య రంగ జనార్దన్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఆశా విశ్వవిద్యాలయానికి ఇంటర్ షిప్స్, అడ్వాన్స్ కోర్సులలో నైపుణ్యాలు పొందేందుకు వెళ్లవచ్చు అన్నారు. అలానే ఫ్యాకల్టీ ఎక్చేంజి, పరిశోధనలలో పరస్పర సహకారం ఉంటుందన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల విద్యార్థులు, అవసరం, సందర్భాన్ని బట్టి మలేషియాలోని ఆశ విశ్వవిద్యాలయాన్ని సందర్శించవచ్చని, అక్కడ విద్యార్థులు వైవియూలో జరిగే పరిశోధనలో పాల్గొనవచ్చని తెలిపారు. ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు ఆచార్య ఎల్ వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రామ సమైక్య సభ్యులకు అందే సంక్షేమ పథకాలను సద్వేగం చేసుకోవాలని డి.ఆర్.డి.ఎ పి డి ఆనంద్ నాయక్ అన్నారు. గురువారం వల్లూరు మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సమైక్య సభ్యులకు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి.ఆర్.డి.ఎ పి డి ఆనంద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయంతో అందిస్తున్న గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకోవాలన్నారు. జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారాలు లబ్ధి పొందాలన్నారు. అలాగే వైయస్సార్ ఆసరా మూడవ విడత, స్వయం సహాయక గ్రూపుల గ్రేడింగ్, శ్రీనిధి తదితర విషయాలపై ప్రసంగించారు. సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ రఘునాథరెడ్డి, ఏపీ ఏం శైలజాదేవి, సీసీలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

భవన కార్మిక నేతలకు ఘన నివాళులు

విశాలాంధ్ర- వేంపల్లె: స్థాని జిటి పంక్షన్ హాలులో గురువా రం భవన కార్మి క నేతలు స్వర్గీ య టోపీవలి, స్వర్గీయ రామాంజనేయు లకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ బిల్డింగ్‌అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం అభివృద్ధికి టోపీ వల్లి మండల స్థాయి నుంచి తాలుక స్థాయికి తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తమ శక్తి మేరకు ధారపోసి భవన నిర్మాణ కార్మిక సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనం కోసం భవన కార్మికులందరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్టక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ అనుబంధం జిల్లా నాయకుడు బి. రామాంజినేయులు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకుడు బ్రహ్మం, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్టక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ అనుబంధం వేంపల్లి మండలం కార్యదర్శి చల్లా. బాలాజీ, నాయకులు దస్తగిరి, చలపతి, శేఖర్, వీరు,రమణ, ప్రసాద్, బాబు, ప్రతాప్, సుబ్బారాయుడు, ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

టెండరు నోటీసు

నెం. 01 టు 07/2023-24 తేది: 13-04-2023

పులివెందుల పురపాలక సంఘం నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

వ.సం	టెండరు నోటీసు నెం	పనుల సంఖ్య	అంచనామొత్తం
1	01/2023-24 15వ ఎఫ్‌సి గ్రాంట్స్	1	రూ.5.00లక్షలు
21	02 టు 07/2022-23 జనరల్ ఫండ్స్	6	రూ.11.05 లక్షలు

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 15-04-2023 మ॥ 12.00 గంటల నుండి
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ముగింపుతేది : 29-04-2023 మ॥ 3.00 గంటల వరకు
బిడ్స్ స్వీకరణ చివరి తేది : 29-04-2023 మ॥ 3.30 గంటలకు
బిడ్స్ తెరచు తేది : 39-04-2023 సా॥ 4.30 గంటలకు

పైపనులకు సంబంధించి టెండర్ల పని వివరములు మరియు తదితర వివరములు సంబంధిత అధికారులను ఆఫీసు పనివేళలలో సంప్రదించవలెను.

సం/- కమిషనర్, పులివెందుల పురపాలక సంస్థ

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జిల్లాలో రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో రీ సర్వే ప్రక్రియ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ రాష్ట్ర భూ పరిపాలన కమిషనరు జి.సాయిప్రసాదుకు వివరించారు. గురువారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాష్ట్రంలో జరుగుతున్న రీసర్వే ప్రగతిపై రాష్ట్ర భూ పరిపాలన కమిషనరు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి దశలో రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ ప్రగతి, పాస్ పుస్తకాలు ప్రింటింగ్, హద్దురాళ్ళు పాతడం, జిసిపి మార్కిం గ్, చెకింగ్ పాయింట్స్ గుర్తింపు, డ్రోన్ ఫ్లయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్ నోటీసుల పంపిణీ, సెక్షన్ (13)నోటిఫికేషన్ల ప్రగతి తదితర అంశాలలో కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో మొదటి దశ రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో హద్దురాళ్ళు పాతడం, ఖాతాలకు ఫోటో మ్యాపింగ్ తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రీ సర్వే పూర్తయిన మండలాలకు ఇప్పటికే రోవర్లను పంపడం జరిగిందని, వాటి ద్వారా హద్దురాళ్ళు పాతే ప్రక్రియను తాసిల్దార్లు, సర్వే శాఖ సిబ్బందితో ప్రతిరోజు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రీ సర్వేకు సంబంధించి ఆయా ప్రక్రియల పనుల ను కూడా లక్ష్యం మేరకు నిర్దిష్ట కాల పరిమితి లో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిన సీఎం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం బోనమల గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. బోనమల, కనకంటి వారిపల్లె, నాగూరి వాండ్లపల్లె, గొల్లపల్లె,హరిజనవాడ, నగరిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటి గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడంలేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు.వీధులలో నెలకొన్న నసస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందన్నారు.ఎన్నికలలోనూ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సీఎం జగన్ నిలుస్తారన్నారు.జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన ఆదర్శంగా సాగుతోందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత, తదితర పథకాలు సుమారుగా అన్ని ఇళ్లకు అందడంతో గడప గడపనా ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు లబ్ధి అందడం పై ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, సీఎం జగన్ , ఎంఎల్ఏ శ్రీకాంత్, ఎంపి మిథున్ లకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రటి ఎండను ఏమాత్రం పట్టించుకోకుండా శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. శ్రీకాంత్ రెడ్డి,దేవనాథ రెడ్డి లకు ప్రతిపల్లెలోనూ ప్రజలు ఆత్మీయ స్వాగ తాలు పలికారు.గజమాలలు వేసి సత్కరించారు. మహిళలు కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కొలిమి ఆఫ్రోజ్, ఎంపీటీసీ వెంకటప్ప నాయుడు,సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,బాబు రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఎజాష్ అలీ ఖాన్,జిల్లా విజిలెన్స్ మ్యానటరింగ్ కమిటీ నెంబర్ చుక్క అంజనప్ప,సర్పంచులు జగన్నాథ్ రెడ్డి, నజీర్ ఆహామధు,లోకేశ్వర్ రెడ్డి దామోదర్, ఎంపీటీసీలు రమేష్,రెడ్డెప్ప,వైయస్సార్ సీపీ నాయకులు పెద్దప్ప నాయుడు,వేణు గోపాల్ నాయుడు,నాగేంద్ర నాయుడు, జేసిపీ శేఖర్, మురళి,సీతాపతి రెడ్డి, రమకాంత్ రెడ్డి,శంకరయ్య,శివా రెడ్డి,బురన్ ఖాన్,సాధిక్,ఏక, శేషా రెడ్డి,వెంకట రెడ్డి, అన్సర్,సజాదు,అబ్రు, పార్టీ నాయకులు,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలేంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో యోగా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం యందు మహిళా డిగ్రీ కళాశాలలో యోగా కార్యక్రమాలను గవర్నమెంట్ ఆయుర్వేదిక్ యోగా ఇన్స్ట్రక్టర్ రమేష్ ప్రిన్సిపల్ అంజలీదేవి సహకారంతో యోగా ప్రారంభించారు. రమేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన దివ్య ఔషధం యోగా కాగా ఇతర దేశాల్లో ప్రజలు యోగా చేస్తున్నారు. భారతీయులు సైతం యోగాను చేయడం అలవర్చుకోవాలని పెద్దలు సూచిస్తున్నారు. జూన్ 21న ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటాం. కాగా, ఆ ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతీ రోజు యోగా చేయాలన్నారు. ఒత్తిడి వల్ల కలిగే రక్తపోటుని కూడా యోగ తగ్గిస్తుంది. యోగా మానసిక ప్రశాంతతకు ఎంతో ముఖ్యమని ఆయుర్వేదిక్ యోగా ఇన్స్ట్రక్టర్ రమేష్ తెలియజేశారు.

గురుకుల విద్య ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ మండలంలోని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి 40 సీట్లు 6, 7, 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు 2023 .2024 విద్యా సంవత్సరానికి ప్రవేశ పొందుటకు ఏపీఆర్ఐ సొసైటీ కార్యదర్శి ఆర్ నరసింహ రావు ఉత్తర్వుల మేరకు, మే ,నెల 20న జిల్లా ప్రధాన కేంద్రాలలో ప్రవేశపరీక్ష జరుగుతున్నదని పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. దరఖాస్తు 04 -04-2023 నుండి 24-04-2023 ఆన్లైన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మద్యం సేవించి బైక్ నడిపితే చర్యలు

విశాలాంధ్ర-సుండుపల్లె : మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రామకృష్ణ అన్నా రు. గురువారం ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ బుక్కే రమేష్ నాయక్, శెట్టిపల్లి పెద్ద బిడికి, సంబేపల్లి మండలం అనునతనికి పైకేసులో నేరం రుజువు కావడంతో పీజేసీఐ రాయచోటి కోర్టు వారు 11 వేల రూపాయలు జరిమానాగా విధించినారు. కావున ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా చేస్తే మీతో పాటు ఇతర వాహనదారులు, రోడ్డున వెళ్లు ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నా రు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని తెలిపారు.

ఇఫ్తార్ విందులో టిడిపి నేత చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లె, యల్లాగడ్డ నూరానీ మసీద్ యూసఫ్ ఆహ్వానం మేరకు పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు ప్రార్థించారు. అనంతరం రంజాన్ మాస ఉపవాస దీక్షలో పాల్గొని ప్రార్థన చేసి ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ లో పాల్గొన్నారు. మసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట యల్లాగడ్డ మస్తాన్, హుస్సేన్ సాబ్, ఖలీల్, ఖాసిం సాహెబ్, హాబిట్, స్థానిక నాయకులు అంజన్ రాజు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండెం కరీముల్లా, అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో లక్కిరెడ్డిపల్లె ఐ సి డి ఎస్ పరిధిలోని ఖాళీలుగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలలో ఎంపికైన 10 మంది అభ్యర్థులుకు శుక్రవారం ఉద్యోగ నియామక పత్రాలునుఅధికారులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. లక్కిరెడ్డిపల్లె క్లస్టర్ పరిధిలో వర్కర్లు5, హెల్పర్లు 5 పోస్టులు కు నియామక పత్రాలను అందచేశారు. సి డి పి ఓ పద్మావతి పాల్గొన్నారు.

రేపు అన్నమాచార్యలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -రాజంపేట: అన్న మాచార్య ఇంజనీరింగ్ కళా శాల, రాజంపేట నందు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 100 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ, బిటెక్, పీజి చదివిన అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాలు వయస్సు గల వారు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూకు హాజరు కాబోతున్నారన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 12 వేలు నుంచి రూ. 50 వేలు జీతం ఉంటుందని తెలియజేశారు. కావున అర్హత కల్గిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి కోరారు. ఈ మెగా జాబ్ మేళాకు ఛీఫ్ గెస్ట్ గా ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జడ్పీటీసీ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యేలు మేడా వెంకటమల్లికార్జున రెడ్డి(రాజంపేట), ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

రెడ్డెన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని బండపల్లె పంచాయతీ దిగువహరిజనవాడకు చెందిన ఒట్టికాళ్ళ రెడ్డెన్న ఇటీవల మృతి చెందారు. గురువారం ఉదయం దిగువ హరిజన వాడకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి వెళ్లి రెడ్డెన్న కుటుంభ సభ్యులను పరామర్శించారు. రెడ్డన్న పార్టీకి చేసిన సేవలను శ్రీకాంత్ రెడ్డి గుర్తుకు చేసుకుని, వారి సేవలు మరువలేనివని, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి (బాబు),మాజీ ఎంపిపి కదిరన్న, మాజీ సర్పంచ్ మనోహర్, భరత్, రామ్మోహన్, అంజి, నాగలేసు, నాగరాజు,వెంకట రమణ పాల్గొన్నారు.

14 నుండి సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

విశాలాంధ్ర- మదనపల్లి: మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ సిపిఎం పార్టీలు ఈ నెల 14 నుండి 30 వరకు పీలేరు నియోజక వర్గంలో ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. గురువారం స్థానిక వాల్మీకిపురం గాంధీ బస్టాండ్ వద్ద ప్రచార బేరికి సంబంధించిన గోడపత్రాలు (వాళ్ళ పోస్టర్స్) ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ఆదేశాలకు తలొగ్గి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి జి హుజూర్ అంటూ గంగవరం, కృష్ణపట్నం వంటి ఓడరేవులను, హైడ్రో విద్యుత్ ప్రాజెక్టులను, సోలార్ విద్యుత్ కోసం కోట్ల విలువైన భూములను ఆదానికి సమర్పించు కుంటుందని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి రైతులకు భారాలను మోపుతున్నదన్నారు. 14 నుంచి 30 వరకు పీలేరు నియోజకవర్గంలో జరిగే సీపీఐ -సీపీఎం ప్రచారభేరి కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ,సయ్యద్ భాషా,మురాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో యోగసాధనకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో యోగసాధనకు అవకాశం కల్పించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గ్రంథాలయాల్లో ఉదయం మరియు సాయంకాలం ఒక గంట సమయం యోగ సాధన చేయుటకు అవకాశం కల్పించాలని రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మెన్ మందపాటి శేషగిరిరావు యోగా టీచర్స్ వినతి పత్రాన్ని డాక్టర్ పి.వి ఎస్ లక్ష్మి మరియు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు ఆధ్వర్యంలో మరి కొంతమంది యోగ టీచర్స్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఈ అవకాశాన్ని కలుగజేస్తారని రాష్ట్రవ్యాప్తంగా యోగటీచర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్లు ముని మంజుల,వరదరాజులు, లోకేష్ , అమర్నాథ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరాజుపేట-2 గ్రామ సచివాలయం పరిధిలోని లక్ష్మీ నగర్ లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ప్రజా మద్దతు పుస్తకంలో తమ అభిప్రాయాలను నమోదు చేయించి రశీదు తీసుకున్నారు.గోడలకు జగనన్న స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, గిరిజన సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య, ముద్దపోలు నారాయణ, గంప సుబ్బరామయ్య,సచివాలయ కన్వీనర్లు బత్తల మణి,అడవి రమణయ్య, గృహసారధులు కృష్ణవేణి,పశుపులేటి దాము,నీలం శివ, వాలంటీర్లు వేడుక సుబాషిణి,దారా మహేశ్వరి, కొరముట్ల వినోద్,వేడుక విష్ణు, అంజి, సిద్దయ్య,బాల గంగయ్య, నీలం గంగయ్య,ముతక జయన్న,మొగిలి శీను, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

క్షయరోగులకు పోషక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్. చంద్రశేఖర్ నాయక్, రెగల్లు వైద్యాధికారి డాక్టర్.కార్తీక్ కుమార్ ల ఆధ్వర్యంలో పీలేరు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు క్షయ వ్యాధి గ్రస్తులకు నిక్షాయ్ మిత్రాల ద్వారా మాజీ శాసనసభ్యులు జీ వి శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఏ.టీ రత్న శేఖర్ రెడ్డి,మరియు పీలేరు గ్రామ సర్పంచ్ హబీబ్ బాషా, వైస్ ఎంపీపీ వెంకట చలపతి, రాయలసీమ వైసీపీ మహిళ అధ్యక్షురాలు మహిత ,ఎంపీటీసీ ఇబ్రహీం ,జోహార్ బాషా,వార్డు సభ్యులు, ఆబిద్, హాబీబ్,కాలనీ చిన్న, శోబా రాణి, క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలు సరిపడా పౌష్టిక ఆహారం వితరణ చెయ్యడం జరిగినది. గడి బాష కూడా ముగ్గురికి ఆరు నెలలు సరిపడా పోషకాహారం ఇస్తారని తెలియజేయడం అయి నది. ఈ కార్యక్రమములో టీబీ సూపర్వైజర్లు పవన్ కుమార్, మోహన్, కుసుమ కుమారి, యంఎల్ హెచ్ పి సుష్మిత,అయేషా, చంద్రకళ, సుజాత ,వీర కుమారి ఆశ, మరియు తలపుల, రేగళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆశలు, పాల్గొన్నారు.

ఐఎన్టిఎస్ఓలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఐఎన్టిఎస్ఓలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 3-10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో సత్తా చాటారని శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం రమణయ్య విజేతలకు ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకేపాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 141మంది పాల్గొనగా అందులో మెరిట్ బహుమతులు 5 గోల్డ్ మెడల్స్ 141, మెరిట్ సర్టిఫికెట్స్ 39 సాధించారని అన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే ఈ విజయం సాధ్యమైంది అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, అకాడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాజస్థాన్ తరహాలో ప్రజలకు ఆరోగ్య హక్కును కల్పించాలి

విశాలాంధ్ర-చిట్వేలి : మనదేశంలో వైద్యం కోసం పేద మరియు మధ్య తరగతి ప్రజలు కొన్నిసార్లు ప్రైవేట్ హాస్పిటల్ కు లేదా కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ చికిత్స నిమిత్తం లక్షల రూపాయలు ఖర్చవడం జరుగుతోంది. ఈ ఖర్చులు భరించడం కోసం ప్రజలు అప్పులు చేసి వడ్డీలు కడుతూ కొన్నిసార్లు ఆస్తులు అమ్ముకొని ఆర్థికంగా చితికి పోవడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రైతు నాయకులు మలిశెట్టి జతిన్ అన్నారు. కాబట్టి మన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ప్రైవేటు మరియు కార్పొరేట్ హాస్పిటల్లో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఎన్ని లక్షల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ కోరడం జరుగుతుంది. ఇటీవల కాలంలో రాజస్థాన్ ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య హక్కును కల్పిస్తూ 'రైట్ టు హెల్త్' తీసుకొని రావడం జరిగింది. ఇదేవిధంగా మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి మన దేశంలో ఉన్న ప్రజల కోసం ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

సకాలంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర- రామాపురం : 'జగనన్న విద్యా కానుక' (జేవీకే) కిట్లను సకాలంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాల ని అన్నమయ్య జిల్లా జెవికె-4 స్పెషల్ ఆఫీసర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నాలుగో సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసే జగనన్న విద్యా కానుక లోని వస్తువులను నిల్వజేసే మండల ఆదర్శ పాఠశాలను గురువారం పరిశీలించారు. జగనన్న విద్యా కానుక వస్తువులను నిల్వ చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు గుర్తించిన నిలవ కేంద్రాలు గల గదులను ఆయన పరిశీలించారు. వస్తువులను భద్రపరిచిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైవికె 4 మండల కమిటీ సభ్యులైన మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు, మండల ఏపిఎం మండల మిస్ కోఆర్డినేటర్ డేటా ఐఈఆర్‌టిలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం పోరుబాట వాల్‌పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - రాజంపేట: దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న టువంటి బిజెపి వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరే కంగా ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు గురువారం ఉదయం స్థానిక కార్యాలయంలో ప్రచార బేరి పోస్టర్లను సిపిఐ సిపిఎం నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయని బిజెపి కార్పొరేట్ మతోన్మాదం విధానాలను ప్రజలలో ఎండగట్టాలని దేశాన్ని మొత్తం ఆదాని వారికి అప్పజెప్పడానికి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూమాఫియా ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా కొనసాగుతున్నదని ఉద్యమాల నిర్వహించడానికి కూడా వీలు లేకుండా జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రశ్నించే వాడే ఉండకూడదనే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. వీటన్నిటి పైన ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, ఏరియా సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాటు నాటు" పాటకు డ్యాన్స్ తో అదరగొట్టిన అక్సాఖాన్



విశాలాంధ్ర- పీలేరు: ఎం.జె. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జనిత్ 2కే 24, జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం ఈవెంట్ లో భాగంగా గురువారం అనేక కార్యక్రమాలు జరిగాయి.అందులో భాగంగా మధ్యాహ్నం ఈటీవీ డీ-10 డాన్స్ ప్రోగ్రాం లో పోటీదారుగా పాల్గొని పలువురి ప్రశంసలు అందుకున్న డాన్సర్ మరియు పలు తెలుగు చిత్రాల్లో హీరోయిన్ గా నటించిన ఆక్సా ఖాన్ పాల్గొని తన డ్యాన్స్ పర్ఫార్మెన్స్ తో కళాశాల విద్యార్థులను ఉర్రూతలూగించింది. ఆస్కార్ అవార్డు సాధించిన "నాటు నాటు" పాటకు మైండ్ బ్లోయింగ్ డాన్స్ చేసి విద్యార్థులను అలరించింది. తను మధ్యప్రదేశ్ నుంచి వచ్చానని ఇప్పుడు తెలుగమ్మాయిగా టాలీవుడ్ లో స్థిరపడిపోయానని, తాను చదువుకోలేదని డాన్సులే తన చదువు అని అన్నారు. ఎం.జె.ఆర్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు నవ్య, భవ్య, హరిచందన బృందం చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎం.జె.ఆర్ కళాశాల చైర్మన్ ఎం.అవినాష్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ద్వారకనాథరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి అందించి అభివృద్ధి కి సహకరించామని జగనన్నకు అండగా నిలబడాలని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కోరారు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కెసి అగ్రహారం, కుక్కలదొడ్డి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని ధ్వజారెడ్డి ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ప్రజా మద్దతు పుస్తకంలో తమ అభిప్రాయాలను నమోదు చేయించి రశీదు తీసుకున్నారు. 8296082960 కు మిస్ కాల్ ఇచ్చి ముఖ్యమంత్రి తో మాట్లాడిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి గోడలకు తలుపులకు స్టిక్కర్లు అతికించారు.వైసిపి నాయకులు మల్లు కృష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య,కంచర్ల రమణారెడ్డి, రామిరెడ్డి, కుక్కలదొడ్డి సర్పంచ్ బండి వడ్లపూర్ణమ్మ, రమణయ్య పాల్గొన్నారు.

రోడ్డా...డంపింగ్ యర్డా?

- కుళ్ళిన వ్యర్థాలతో దుర్వాసన
- పెద్ద చెరువు కట్టపై కంపు కంపు

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని పెద్ద చెరువు కట్టపైన ప్రధాన రహదారి వెంబడి వేసిన చెత్త చెదారం కుళ్ళిన వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గేటు నాలుగురోడ్ల కూడలిలో గల మాంసపు విక్రయ కేంద్రాలు,దుకాణాలు,హెూటళ్ల నుండి వెలువడిన వ్యర్థ పదార్థాలను ఇబ్బడి ముబ్బడిగా పెద్దచెరువు కట్ట ప్రధాన రహదరికిరువైపులా వేయడంతో రోడ్డా?డంపింగ్ యర్డా? అనే సందేహం కలుగుతోందని పలువురు ప్రశ్నిస్తున్నారు.చెత్తా చెదారం,వ్యర్థాలతో కుళ్ళిన దుర్వాసన వెదజల్లుతూ అటువైపుగా వెళుతున్న ప్రయాణికులు,పాదాచారులు తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోందని ప్రజలు వాపోతున్నారు.గతంలో అనేకమార్లు ఇదే విషయమై పంచాయతీ అధికారులకు పిర్యాదు చేయగా దుకాణదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.డంపింగ్ యార్డుకు తరలించాల్సిన చెత్త,వ్యర్థాలను స్వయంగా పంచాయతీ సిబ్బందే రిక్షాలో తెచ్చి పెద్దచెరువు కట్టపై వెయ్యడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

తపస్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్
- స్పందించి విచారణకు ఆదేశించిన ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తూ అక్రమ అడ్మిషన్స్ చేస్తున్న తపస్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని ఎస్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ, భాను ప్రకాష్ మాట్లాడుతూ తపస్య పాఠశాలకు విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేవు అని తపస్య పాఠశాల గౌతం పాఠశాల గుర్తింపుతో నడుస్తోంది అని తెలిపారు. గుర్తింపు ఉన్నది ఒక పేరుతో కానీ విద్యార్థుల తల్లిదండ్రులను తపస్య పేరుతో మభ్యపెట్టి అక్రమ అడ్మిషన్స్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మోసపోవద్దు అని తెలిపారు. తమ పిల్లలను చేర్చే ముందు ఆ పాఠశాల గురుంచి కనుక్కోవాలి అని సూచించారు. గతంలో అనేక పాఠశాలలు విద్యా సంవత్సరం మధ్యలో దివాలా తీసిన సందర్భాలు మనం చూసాం అని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమం చేస్తున్న విద్యార్థి సంఘం నేతలకు ఆర్జేడి ప్రతాప్ రెడ్డి తపస్య పాఠశాల పై డీఈఓ ద్వారా విచారణకు ఆదేశించినట్టు ఫోన్ ద్వారా తెలపడం తో నిరసన విరమించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలలో ఉన్న స్థానిక ఎంఇఓ కూడా సోమవారం ఆ పాఠశాల సందర్శించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం అని నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులపట్ల డ్రైవర్, కండక్టర్ దురుసు ప్రవర్తనపై డీఎంకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న బి.తాయమ్మ, కె.నాగరాణీ, తమపై ఆర్ టీసి డ్రైవర్,కండక్టర్ లు దురుసుగా ప్రవర్తించారాని పీలేరు ఆర్ టీసి డియం బండ్ల కుమార్ కు ఫిర్యాదు చేశారు. తాము ప్రతి రోజు యధావిధిగా విధులు చేసుకొని రోజు ఆర్.టి.సి.బస్ లోనే ప్రయాణం చేస్తున్నామని, పీలేరు ఆర్.టి.సి.డిపోకు చెందిన పీలేరు - చిత్తూరు బస్సు (ఏపీ 29జెడ్ 2536) ఎక్కి వెళుతున్న సమయంలో భాస్కర్ ఐ.టి.ఐ వద్ద బస్ ను అపమని కోరగా వారు ఆపకుండా దాబా వద్ద ఆపినారని తెలిపారు. ఆ సమయంలో మేము బస్ డ్రైవర్ మరియు కండక్టర్ ను అడుగగా మీకు ఎన్ని సార్లు చేపిన మీరు పిలేరు నుండి ఆటో లొ రమ్మని మా బస్సు ఇక్కడ అపమని చెబుతు మహిళాలు అని చూడకుండ తమపట్ల దురుసుగా ప్రవర్తిస్తు అసభ్యకరంగా మాట్లాడుతూ,నానా దృబాషలాడుతూ ప్రవర్తించారాని,మీరు ఎవరికైనా చెప్పుకోండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని చెబుతూ మా పట్ల మరియు తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలుగజేయు విధంగా ప్రవర్తించారని వా పోయారు. అలాగే చెరుకువారిపల్లి బస్ స్టాప్ వద్ద బస్ దిగుతున్న సమయంలో కూడా కండక్టర్ మరొక్క మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. ఇదేనా ఆర్.టి.సి.లో మహిళలకు ప్రయాణ క్రమంలో మీ సిబ్బంది ఇచ్చే గౌరవం మహిళల పట్ల మీ సిబ్బంది యొక్క తీరును పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సదరు వ్యక్తులపై శాఖ పరమైన చర్యలు తీసుకొవాలని డిపో మేనేజర్ బండ్ల కుమార్ కు మహిళా ప్రయాణికులు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

పెండింగ్ క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ ను త్వరగా డిస్పోజ్ చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పెండింగ్ క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ ను త్వరగా డిస్పోజ్ చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... .సుమోటోగా ఓటర్లను తొలగించరాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఎల్ ఓ రిజిస్టర్ నిర్వహణ ఉండాలని, ఈ నెల ఆఖరిలోపు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఆర్ ఓ నెట్ 2.0 ఈ నెల 17 నుండి అందుబాటులోకి రానున్నదని అన్నారు. పెండింగ్ క్లైమ్స్, అబ్జెక్షన్స్ పై దృష్టి సారించి పరిష్కరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు ఎలెక్టోరల్ రోల్, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఈవిఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై ప్రణాళిక రచించుకుని ఒక పద్ధతిగా ముందుకు వెళ్లేలా ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ఏర్పాటుకు వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ఎస్ఓపి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఉండేలా నెల ఆఖరిలోపు ఒక మ్యాన్యువల్ తయారు అవ్వాలని సూచించారు. ఈవిఎంలు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్రపరుచుటకు గోడౌన్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు అందుబాటులో ఉండేలా చూడాలనీ, తొందరలోనే ఈవిఎం, వివిప్యాట్, బియు, సియు, బ్యాటరీ తదితరాలు అన్ని జిల్లాలకు అందేలా షెడ్యూల్ ను పంపుతామని సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ ఓ సత్యనారాయణ, ఎన్నికల సూపరింటెండెంట్, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని సమరం చేసిన మహనీయుడు అంబేద్కర్

విశాలాంధ్ర -రాజంపేట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు ఓ ఒక్క వర్గానికో సొంతం కాదు. ఆయన అందరివాడు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు.. విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి.. ఎంత వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారు. అటువంటి మహోన్నత వ్యక్తి 132వ జయంతి ఆయనను స్మరించుకుందాం.

బాబాసాహెబ్‌గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లాయరు, బౌద్ధుడు, తత్వవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

అంబేద్కర్ బాల్యం..

బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించేస్థాయికి చేరుకున్నారు. తన జీవితాంతం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు అంబేద్కర్ పాటుపడ్డారు. కొలంబియా వర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు.

విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా పలు పాత్రలు పోషించారు. తరువాత జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెబ్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయ్యింది.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి..

జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్.. బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ నిప్పు కణికలా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడా యన. కుల, మత రహిత ఆధునిక భారతావనికి కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారద్రోలడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

అంబేద్కర్ జననం..

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని అంబవాదేలో రామ్ జీ, భీమా బాయి దంపతులకు జన్మించారు. తండ్రి నాటి బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితనానికి బాధితుడయ్యారు. మెహర్ కులానికి చెందిన ఆయన్ని అప్పట్లో తరగతి గది బయట కూర్చోపెట్టేవారు. అగ్రవర్ణాల ఆధిపత్యపోరుని తట్టుకుని 1900లో ప్రభుత్వ పాఠశాలలో చేరి అప్పటి నుంచే హేళనలు, అవమానాలపై తిరగబడ్డారు. ఈ వివక్షలన్నింటినీ ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కు లతో పాసయ్యారు. బీఏ ఉత్తీర్ణులైన అంబేద్కర్.. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి విద్యా సంస్థల నుంచి పీజీ, పీహెచ్‌డీ, న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. విదేశాలలో ఎకనమిక్స్‌లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు.

దళితుల మహనీయుడు..

భారత్‌కు తిరిగొచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించారు. ఈ సమస్యలను ఎదిరించాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించారు. తనలా

నేడు బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి

అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోరాదని, చిన్నప్పటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు. తన వర్గంలోని ప్రజలకు అంబేద్కర్ చదువు చెప్పించి ప్రోత్సహించారు. 'బహిష్కృత హితకారిణి' అనే సంస్థను స్థాపించి, అంటరానితనంపై పోరాటం చేశారు. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, మనుధర్మాన్ని సవాల్ చేశారు. 1927లో జరిగిన దళిత జాతుల మహాసభకు మహారాష్ట్ర, గుజరాత్ నుంచి వేలాది మంది తరలివచ్చారు. మహత్ చెరువులోని నీటిని తాగడానికి వారికి అనుమతి లేకపోగా.. అంబేద్కర్ ఆ చెరువులోని నీటిని తాగడం చరిత్రలో అదో సంచలనం.

జాతీయ ఉద్యమంలో..

1931లో రౌండ్‌టేబుల్ సమావేశాల సందర్భంగా గాంధీజీని కలుసుకుని జాతీయోద్యమంలో భాగమయ్యారు. స్వాతంత్రం తర్వాత దేశానికి గొప్ప రాజ్యాం గాన్ని రూపొందించే బాధ్యతలను అంబేద్కర్‌కు అప్పగించారు. రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసి రాజ్యాంగ రచనా కమిటీకి ఆయన్ని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన అంబేద్కర్ చివకు దృఢమైన రాజ్యాంగాన్ని అందించారు. బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అటు, ఆర్థికవేత్తగా కూడా ఎంతో గుర్తింపు పొందారు. పారిశ్రామికీ కారణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తా యని బలంగా నమ్మారు. వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిచిపోవడంతో 1951లో న్యాయ మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను తన ఆత్మకథ 'వెయిటింగ్ ఫర్ ఏ వీసా'లో అంబేద్కర్ రాసుకున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

మార్నింగ్ విజిట్‌లో నగరపాలక సంస్థ కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఓల్డ్ మార్కెట్, మాచుపల్లి బస్టాండ్ రోడ్ జయనగర్ కాలనీ ఓల్డ్ రిమ్స్ ప్రాంతాలను డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఓల్డ్ మార్కెట్‌లో ఉన్న షాప్ రూమ్‌లోను తనిఖీ చేశారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలో వచ్చు స్థలములను కొలతలు వేయించవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతి షాపులకు ఆస్తి పన్ను వెయ్యవలసినదిగా రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఓల్డ్ మార్కెట్ లోని గోవులను వారం రోజుల్లోగా నగరపాలక గోశాలనకు తరలించవలసినదిగా అధికారులకు ఆదేశించారు. మార్కెట్ నందు వెజిటేబుల్ షాప్స్, మాంసపు దుకాణాలు నుండి వచ్చే వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది తీసివేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు, మార్కెట్లోని గార్బేజ్ పాయింట్ వద్ద ఉన్న వీధి దీపాల పోల్స్ యధాస్థితిగా ఫిక్స్ చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు, ఆ ప్రాంతం నందు సీసీ కెమెరా పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. మాచుపల్లి బస్టాండ్ వద్దనున్న ఖాళీ స్థలం యందు చేపల మార్కెట్ ఏర్పాటు చేయుటకు ఆ ప్రాంతమును పరిశీలించారు. చిన్న చౌక్ నందు ఉన్న జగన్ నగర్ స్కూల్ పక్కన ఉన్న ఓల్డ్ పోలీస్ స్టేషన్ పరిశీలించారు. చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాళీ స్థలమునకు సంబంధించిన పూర్తి వివరములను అందజేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఓల్డ్ రిమ్స్ ప్రాంతాలను, అక్కడి పరిసరాలను సంబంధిత అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఏసీపి నాగేంద్ర, ఆర్ఓ కన్నయ్య డిఈ వేణుగోపాల్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- నియోజక వర్గానికి తాగునీటి వసతుల కోసం మంజూరైన రూ 147 కోట్ల నిధుల పనులలో వేగం పెంచాలి
- రక్షిత నీటి పథకాలకు త్వరితగతిన ట్రాన్స్ ఫార్మర్లును ఏర్పాటు చేయాలి
- ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నియోజక వర్గ పరిధిలోని గ్రామాలలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులుకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గురువారం చిన్న మండెం మండలం బోనమల లో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులుతో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి త్రాగునీటి సమస్యలుపైన, పనులలో వేగం పెంచడంపై మండలాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. రక్షిత మంచి నీటి పథకాలకు డిమాండ్ నోటీసు రూ 2.20 కోట్ల నిధులు కట్టకుండానే 74 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించామని, ఆ ట్రాన్స్ ఫార్మర్లును త్వరితగతిన బిగించాలని ఆయన సూచించారు. నియోజక వర్గానికి త్రాగునీటి వసతుల కోసం జె జె ఎం నిధుల క్రింద మంజూరైన రూ 147 కోట్ల పనులలో వేగం పెంచాలన్నారు. నారాయణ రెడ్డి గారిపల్లె జగనన్న కాలనీ లో జె జె ఎం నిధుల క్రింద మంజూరైన రూ 22 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. తాగునీటి బోర్ల మరమ్మత్తులు, ఇతర త్రాగునీటి వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన కలెక్టర్ ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తామన్నారు. అధికారులు ప్రత్యేక కృషి,శ్రద్ధ తో ఎక్కడా త్రాగునీటి సమస్యలు కనపడ కూడదు.. వినపడ కూడకూడదని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ రాయచోటి డిఈ శ్రీనివాసులు రెడ్డి , లక్కిరెడ్డిపల్లె డిఈ శ్రీనివాసులు రెడ్డి,డి ఎల్ డి ఓ మల్ రెడ్డి, బోనమల సర్పంచ్ అఫ్రోజ్, ఎంపిటిసి వెంకటప్ప నాయుడు,అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలి: సిపిఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మునిసిపాలిటీ పరిధి లోని అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిపిఐ బృందం జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి మునిసిపాలిటీ పరిధి లోని డ్రైనేజీ పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా ఉన్నది ఇప్పటికే మురికి నీరు డ్రైనేజీ నాళాలు పొంగి రోడ్లపై ఇళ్లల్లోకి వెళుతున్నాయని తద్వారా వీధిలోని ప్రజలకు దుర్గంధపూరిత వాతావరణం లో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు చెప్పుకో వడానికి ఏమో గ్రేడ్ 1 మున్సిపాలిటీగా చెప్పుకోవడానికి తప్ప ఆచరణ లో జరగడం లేదన్నారు. ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగారెడ్డి, కోటేశ్వరరావు, చంద్ర రాయుడు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. రాయచోటి మండలం కాటిమాయకుంట గ్రామం బొట్లచేరువు కు చెందిన రూ 1 లక్ష,గాలివీడు మండలం గరుగుపల్లెకు చెందిన వెంకటేష్ లు రూ 60 వేలు విలువ చేసే చెక్కులును శ్రీకాంత్ రెడ్డి అందచేశారు.కాటిమాయకుంట నాయకులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లుతో మనకెంతో మేలు

కొండయ్య హెల్త్ ఎడ్యుకేటర్

విశాలాంధ్ర-పీలేరు: వయస్సు, ప్రాంతం, తో తారతమ్యం లేకుండా స్థాయిని మించి ఇబ్బంది పెడుతున్న వ్యాధుల్లో, మధుమేహం మరియు అధిక రక్తపోటు,ఇవి ఒకసారి వస్తే జీవితాంతం భరించాల్సిందే అనే చేదు వాస్తవం చాటున నివారణకు చక్కటి పరిష్కారం కూడా ఉందని హెల్త్ ఎడ్యుకేషన్ కొండయ్య తెలిపారు. గురువారం ముదుపుల వేముల గ్రామంలో గ్రామ ప్రజలకు ప్రధాన. వైద్యాధికారి ఆదేశానుసారం "అసంక్రమిత వ్యాధులు - నివారణ చర్యలు అంశముపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ పై సూచించిన వ్యాధులు ఆరోగ్యకర అలవాట్లతో అదుపులో ఉంచుకోవచ్చునని,ప్రథమ దశలో చాలామందికి ఈ జబ్బులు ఉన్నా కూడా ఉన్నట్లు కూడా తెలియదని, జీవనశైలి మార్పులు చేయడం ద్వారా అదుపు సాధ్యమని,ప్రతిరోజు 30 నిమిషాలు శారీరక శ్రమలో భాగంగా వ్యాయామమం చేయడంద్వారా, ధూమ పానం చేయరాదని, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ఆహారంలో ఉప్పును పరిమితం చేసుకోవడం, ఆరోగ్యకరమైన బరువును ఉంచుకోవడం, వత్తిడిని అధిగమించడం ద్వారా కొంతమేర జీవనశైలి వ్యాధుల్ని దరి చేరకుండా చేసు కోవచ్చు నని, తీవ్రమైన తలనొప్పి, అలసట, మందదృష్టి ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక దాహం, అతి మూత్రం, మొదలగు లక్షణాలు ఉన్నచో తక్షణం ఉచితం వ్యాధినిర్ధారణ ,చికిత్స పొంది నివారణ చర్యలు పొందాలని, ప్రస్తుతం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ అందురు ఉప యోగించు కోవచ్చునని కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.యన్.యం. వసుందర, వెంకటరత్నం, సి.హెచ్.ఓ నాగముత్యం, నాగసుధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఈఓ పై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదు

- మహిళ కార్మికులపై బెదిరింపులు మానుకోవాలి
- కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న డీఈఓ
- ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహిళా కార్మికుల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి (డి.ఇ.ఓ) బెదిరింపు చర్యలకు పాల్పడి కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి డి.ఈ.ఓ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయచోటిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఎస్సీ ,బీసీ, మైనారిటీ మహిళలను రోజుకు ఒకరు చొప్పున వచ్చి తన నివాసంలో పనిచేయాలని ఒత్తిడి గురిచేసి బెదిరిస్తున్నారని ఈ విషయంపై ఏఐఎస్ఎఫ్ ,గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేసి కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని అన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలు అయిన శ్రీ చైతన్య, నారాయణ, రవీంద్ర భారతి, భాష్యం పాఠశాలల పైన చర్యలు ఏవి అని వారు ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్స్ పేరుతో విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని వారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహించి విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని , మరియు ఉపాధ్యాయులను కూడా సెలవు దినాల్లో పాఠశాలలకు పిలిపించుకొని ఎర్రటి ఎండలో అడ్మిషన్లకు తిప్పుతున్నారని మీరు బాధ్యతలు తీసుకున్నప్పటినుండి ఇటువంటి పాఠశాలలపై ఎన్ని చర్యలు తీసుకున్నారు, ఎన్ని పాఠశాలలు తనిఖీ చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల పట్ల బెదిరింపు ధోరణికి పాల్పడుతున్న , మరియు ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకునే అంతవరకు అఖిల భారత విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్) పోరాటం ఆపదని , చర్యలు తీసుకొని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ,కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన దీక్షలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా నాయకులు లోకేష్ పాల్గొన్నారు.

ఆర్‌బికె సిబ్బందికి భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన

విశాలాంరథ-కమలాపురం : కమలాపురం సహాయ వ్యవసాయ కమలాపురం మండలం ఆర్‌బికె సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది వ్యవసాయ సంచాలకులు ఎవి నరసింహా రెడ్డి మాట్లాడుతూ నేల పైరుకు కావాల్సిన పోషకాలను అందిస్తు పెరుగుదలకు మరియు దిగుబడిని సాధించడంలో ముఖ్య భూమిక పోషిస్తుంది. ఈ క్రమంలో భూమిలో ఉన్నటువంటి పోషకాలు శాతం తగ్గుతూ ఉంటుంది కాబట్టి మనం వేయబోయే పైరుకు ఎంత మోతాదులో భూమిలో పోషకాలు విలువలు ఉన్నాయి తెలుసుకునేందుకు మట్టి నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా తెలుసుకోవచ్చు సూచించారు. పెట్టబోయే పైరుకు తగినంత మోతాదులో పోషకాలను అందించడం ద్వారా మంచి దిగుబడి సాధించేందుకు ఆస్కారం ఉంది తెలిపారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవడం వల్ల అధిక పెట్టుబడులు తగ్గించుకునే అవకాశం ఉంది ఈ విషయాన్ని రైతులు గమనించగలరని తెలిపారు. దీని వల్ల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలు అరికట్టడమే కాకుండా రాబోయే తరాలకు మంచి నేలను అందించేందుకు మట్టి నమూనాల సేకరణ తోడ్పడుతుంది తెలిపారు. రైతన్నలు భూమిలో ఉన్న పోషక విలువల గురించి తెలుసుకోవడం ద్వారా ఆ భూమిలో ఏఏ పంటలు వేస్తే అధిక దిగుబడులు సాధించగలరు తెల్సుకోవడం జరుగును అని అన్నారు. మట్టి నమూనాలను ఎప్పుడు తీయాలిపైరు లేకుండా ఉండే వేసవి కాలంలో తీయుట మంచిది తెలిపారు. ఈ మట్టి నమూనాల సేకరణలో రైతులు కూడా పాల్పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం హబ్ వ్యవసాయ అధికారి రవి శంకర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి మండలంలోని ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత ఉన్న విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక కిట్లు

- అన్నమయ్య జిల్లా జెవికె ప్రత్యేకాధికారి మార్తాల వెంకటకృష్ణారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో పంపిణీ చేయనున్నట్లు అన్నమయ్య జిల్లా జెవికె-4 స్పెషల్ ఆఫీసర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు. జిల్లాలో నాలుగో సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసే జగనన్న విద్యా కానుక లోని వస్తువులను నిల్వజేసే మండల కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. రామాపురం, వీరబల్లి, గాలివీడు, సంబేపల్లి, కలకడ, కె.వి.పల్లి, పీలేరు మండలాలలో నిల్వ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. జగనన్న విద్యా కానుక వస్తువులను నిల్వ చేయ డానికి మండల విద్యాశాఖ అధికారులు గుర్తించిన గల గదులను ఆయన పరిశీలించారు. వస్తువులను భద్రపరిచిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో పంపిణీ చేస్తామన్నారు. వీటిని పంపిణీ చేయడంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండల స్థాయిలో రెండు టీం లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానుకలను నిల్వ చేయడం, నమోదు చేయడం, వస్తువులను కిట్ గా చేసి పాఠశాలలకు పంపిణీ చేయడం ఎంఈఓ అధ్యక్షతన ఉండే టీం చూస్తుందన్నారు. మండల నిల్వ కేంద్రానికి వచ్చిన వస్తువులు నాణ్యమైనవా కాదా అని మండల స్థాయి లో మండల ఇంజనీర్, ఏపీఎంలు చూస్తారని తెలిపారు . నిల్వజేసిన వస్తువులను జాగ్రత్తగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కిట్లను అందజేసేందు కుప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాను

ప్రజాసంఘాలకు పిలుపు ఎంపీటీసీ రమణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాను వాస్తవాలను తెలుసుకొని ఆరోపిస్తే బాగుంటుందని ప్రజా సంఘాలకు ఎంపీటీసీ కలవకూరి రమణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఉన్న నాపై అవాస్తవాలు మీడియా పత్రికా పరంగా తెలపడం బాధాకరమని ఏదైనా వాస్తవాలు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎంపిటిసి రమణ పేర్కొన్నారు. న్యాయం ఎటువైపు ఉంటే నేను అటువైపు ఉంటానని దళితులకు అన్యాయం జరిగిన వారి భూములు కబ్జాకు గురైన వారి వెంటే ఉంటా నని రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ పేర్కొన్నారు. రంగసముద్రం పంచాయతీలోని సర్వేనెంబర్ 1094 లో 8.15 సెంట్లు పైకి 0.11కలసపాడుకు చెందిన రాధాకృష్ణారెడ్డి 1993లో బొజ్జ రాముడు, బొజ్జబాలస్వామి, బొజ్జ జైపాల్, బోజ్జా బాల శౌరి దగ్గర ఆ స్థలాన్ని కొనుగోలు చేశారు. 2008లో బి. కోడూరు మండలం ఐత్రం పేటకు చెందిన లక్కినేని విజయ భాస్కర్ రెడ్డి రామచంద్రారెడ్డికి, రాధాకృష్ణారెడ్డి అమ్మి బొజ్జ వారి దగ్గర నుండి రిజిస్ట్రేషన్ చేయించారు. విజయ భాస్కర్ రెడ్డి రామచంద్రారెడ్డి 11 సెంట్లు స్థలాన్ని కల్లూరి జయరామిరెడ్డి కుమారుడు రాజమోహన్ రెడ్డికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయించారు. వారు ఆ స్థలములో పనులు మొదలు పెట్టడంతో బొజ్జ గురమ్మ, బొజ్జ గురన్న అనేవారు అడ్డు తగులుతూ ఆ స్థలం తమ దంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా సంఘాల వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని రమణ ఆరోపించారు. ఎంపీటీసీగా అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తున్నానని ఎవరికి అన్యాయం జరగకూడదనే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. రాజమోహన్ రెడ్డి దగ్గర ఆ స్థలానికి సంబంధించిన అన్ని లింకు డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని న్యాయబద్ధంగా రిజిస్ట్రేషన్ ఉన్నాయని ప్రజా సంఘాల వారు వాటిని పరిశీలించవచ్చునని ఆయన తెలిపారు. ప్రజల్లో ప్రజా సంఘాలపై అపారమైన నమ్మకం ఉందని వాస్తవాలను పరిశీలించాలని రమణ కోరారు. పోలీసులపై అవస్తవాలు సరికాదని ఇరువర్గాల వారిని పిలిపించి ఎవరు ఆ భూమిలో దిగవద్దని పోలీసులు పేర్కొన్నారని. రాజ మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతనే ఆ భూమికి దిగడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ పొలం రిజిస్టర్ కాపీలు అన్ని విలేకరుల సమావేశంలో ఆయన చూపించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రాజమోహన్ రెడ్డి, చెరుకూరి చెన్న కృష్ణయ్య, మునగాల మురళి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల అసత్యపు మాటలను ఖండించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కమలాపురం : వైస్సార్సీపీ నాయకులు మీడియా సమావేశం మాట్లాడుతూ 20 వ వార్డ్ కౌన్సిలర్ నీలం ప్రమీల 6 వ తేదీన రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమీషనర్ సమర్పించారని అబద్దాలు చెబుతు మళ్ళీ తెలుగుదేశం పార్టీ నాయకులే అబద్ధాలు మాట్లాడుతున్నారని అనడం చాలా హాస్యాస్పదంగా వుంది. తన భర్త అయినా నీలం నరేంద్రకు తన పార్టీలోనే అవమానం జరిగిన ఆ పార్టీ చూసి చూడనట్టు ఉండడం చాల బాధకు గురి అయ్యి ఆపార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్లడం జరిగింది. పార్టీ మారినా తరువాత కౌన్సిలర్ పదవికి రాజీనామా చెయ్యాలని అనేక విధాలుగా నరకం చూపెడుతున్నారని, కౌన్సిలర్ ఎంతకీ వినకపోవడటం తో తన సంతకాన్ని ఫోర్జరీ చేసి రాజీనామా చేసినట్టుగా మున్సిపల్ రౌండ్ టేబుల్ సమావేశ అజెండాగా పెట్టారు. స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు ఖాదర్ బాషాలు మాట్లాడుతూ ఒక్కవేల నిజంగా ప్రమీల ఆరోగ్యం బాగాలేక రాజీనామా చేసినట్టు అయితే 6 వ తేదీన రాజీనామా చెస్తే 11 వ తేదీ వరకు రాజీనామా విషయాన్ని మెయిన్ అజెండాలో కానీ పత్రిక ల ద్వారా గాని తెలియ చేయలేదన్నారు. ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించగలరని వారు తెలిపారు. మున్సిపల్ రౌండ్ టేబుల్ సమావేశ అజెండాగా పెట్టడం ఏంటి. ఆయన ప్రశ్నించారు ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులని అడిగితే 20వ వార్డు ప్రమీలా రాజీనామా పత్రాన్ని సమర్పించారని తెలపడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు సీసీ కెమెరా దృశ్యాలని చూపించమని అడుగగా కెమెరాలు పనిచెయ్యడం లేదని చెప్పటం చాలా విడ్డురంగా వుంది అని అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలోని కౌన్సిలర్ సమావేశంలఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ నిధుల్ని కాపాడుతున్నాని అనడం చాలా హాస్యాస్పదంగా అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో సభ కోసం వచ్చిన ప్రజలకి ఇవ్వడానికి అర్ధ రుపాయి విలువ గల నీళ్ల ప్యాకెట్లను రూ.2 ఎలా కొన్నారో, తాత్కాలిక మరుగుదొడ్ల కోసం మున్సిపాలిటీ నిధుల్ని ఏ విదంగా వాడారో ఎమ్మెల్యే తెలపాలన్నారు. ముఖ్యమంత్రుల, ప్రధానమంత్రుల పర్యటనల కోసం కొన్ని నిధులు కలెక్టర్ దగ్గర్నే లేకపోతే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి కానీ రిలీజ్ చేయించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే తెలియకపోవడం ఏంటో 13 వ వార్డులోని నీటి కుంటలో పందులు పొల్లాడుతూ, దోమలు ఎక్కువ అయ్యి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్న ఆ విషయాన్ని అజెండాలో పెట్టకుండా మేము మున్సిపాలిటీని తెగ అభివృద్ధి చేసేస్తున్నామని ఎమ్మెల్యే మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికి అయినా ప్రజలు గమనిస్తున్నారని గ్రహించి ఆ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు నిజాలు మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రములో టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, శంకర్ యాదవ్, గుజ్జుల నారాయణ, నాగేంద్ర రెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి లక్ష్మి నారాయణ,నవనేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.